# రుణమాఫీ అంతా మోసం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వంగూరు రైతు ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వంగూరు, ఆగస్టు 22 : రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచించిందని, రుణమాఫీలో రైతులను అంతమోసం చేసిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. రైతులందరికీ రుణమాఫీ కాకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల హాజరై ప్రసంగించారు. రైతులందరికీ డిసెంబర్9 లోపు రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనంతరం చేతులెత్తేసిందన్నారు. చివరికి బీఆర్ఎస్ పోరాటంతో ఎట్టకేలకు ఆగస్టు 15న ఏకకాలంలో రూ.2లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు మాఫీ చేస్తానని దేవుళ్లపై ఓట్లేసిన సీఎం రేవంత్‌రెడ్డి మూడు విడుతలుగా సగం మంది రైతులకు సైతం మాఫీ చేయలేకపోయారని పేర్కొన్నారు. వారిచ్చిన మాట తప్పడమే కాకుండా పూర్తిగా మాఫీ చేశామని మంత్రులు కాలర్ ఎగురేసి మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఏడల ప్రభుత్వాన్ని దించెందుకు సైతం రైతులు వెనుకాడరన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీ వెంకటరమణకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు, నరేందర్‌రావు, రాజేందర్‌రెడ్డి, నాయకులు సురేందర్, ప్రవీణ్ రెడ్డి, సైదులు, అంజీ, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లాగౌడ్, జంగయ్య పాల్గొన్నారు.

# రైతులను వంచించిన సర్కారు

- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

తాసీల్దార్ కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

కల్వకుర్తి, ఆగస్టు 22 : రుణమాఫీ పేరుతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా వంచించిందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మండిపడ్డారు. పంట రుణం ఉన్న ప్రతి రైతుకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని గురువారం కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు పూటకోవిధంగా ప్రకటనలు ఇస్తూ రైతులను గందరగోళంలో పడవేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికీ 40శాతం మంది మాత్రమే రుణమాఫీ అయినట్లు గణాంకాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ చెయ్యకుండా దేవుళ్లపై ఓట్లు వేసిన సీఎం రేవంత్‌రెడ్డి రైతులతోపాటు దేవుళ్ల నెత్తిన శఠగోపం పెట్టాడని ఎద్దేవా చేశారు. ప్రతి రైతుకు రుణమాఫీ చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుదామని జైపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. రేవంత్ ముఖ్యమంత్రిగా వైదొలగాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, కౌన్సిలర్ సూర్యప్రకాశ్‌రావు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య, మాజీసర్పంచ్ సుశీల, సురేశ్‌గౌడ్, మనోహర్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రావు, బీఆర్ఎస్ కార్యకర్తలు, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే దాడులు చేస్తారా

- మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 22 : రుణమాఫీపై మోసపు ప్రకటనలు మానుకోవాలని, వాస్తవాలను ప్రశ్నిస్తే దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత డాక్టర్ నాగం జనార్దన్‌రెడ్డి ప్రశ్నించారు. రైతులను మోసం చేసేందుకే అందరికీ రుణమాఫీ చేశామని వ్యాఖ్యలు చేస్తున్నారని, 50 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాగర్‌కర్నూల్ సింగిల్‌విండో బ్యాంక్ ద్వారా 1,645 మంది రైతులు రుణాలను తీసుకోగా వారిలో 984 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని, 661 మంది రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదన్నారు. తాడూరు మండలంలోని సింగిల్‌విండో బ్యాంకు ద్వారా 816 మంది రైతులు రుణం తీసుకుంటే 396 మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని ఇంకా 420 మంది రైతులకు రుణమాఫీ కాలేదని వివరించారు. తెలకపల్లి మండలంలో బ్యాంకు ద్వారా 2,324 మంది రైతులు రూ.19.24కోట్ల రుణాలను పొందగా, 1,242 మందికి మాత్రమే రుణమాఫీ అయ్యందని, ఇంకా 1082 మందికి రుణమాఫీ కావాల్సి ఉందని తెలిపారు. బిజినేపల్లి మండలంలో 628 మంది రైతులు రుణాలు తీసుకోగా, 414 మంది మాత్రమే రుణమాఫీ అయ్యాందని, మరో 214 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉందన్నారు. తిమ్మాజిపేట మండలంలో 350 మంది రుణాలను తీసుకోగా, 119 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని, మరో 231 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉందని వివరించారు. ఈ వివరాలు ఒక్క సింగిల్ విండో బ్యాంక్ ద్వారా తీసుకున్న రైతులవి మాత్రమేనని, ఇతర బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో నాయకులు అర్థం రవి, లక్ష్మయ్య, తిమ్మాజిపేట పాండు, బాలగౌడ్,సుల్తాన్, బీముడు, వెంకటస్వామి, వెంకటయ్య, బీమయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసులు నమోదు చేస్తాం

- కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 22 : సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సకాలంలో అందించకుండా జాప్యం చేసే మిల్లర్లను ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని రూల్ పొజిషన్‌ప్రకారం కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ సంతోష్ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లో రైస్‌మిల్లర్లు, సంబంధిత అధికారులతో 2023-24 వానకాలం, వానకాలం సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని రైస్ మిల్లులకు ఇచ్చిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలని, గడువులోగా సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం నుంచి ప్రభుత్వానికి సకాలంలో నివేదిక అందించాలన్నారు. ప్రభుత్వం సేకరించిన ధాన్యం తీసుకున్న రైస్‌మిల్లర్లు, సకాలంలో సీఎంఆర్ అప్పగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్న మిల్లర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంరోజుల తర్వాత అధికారులు ఆయా రైస్‌మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం చ్చిన ధాన్యం నిల్వలు విజిలెన్స్ తనిఖీచేసి, నిల్వల్లో వ్యత్యాసం వచ్చిన మిల్లర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సీఎంఆర్ పెండింగ్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నానరు. సమయానుకూలంగా ప్రభుత్వానికి బియ్యాన్ని అందించిన మిల్లులకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ఇంకా అదనంగా వరి ధాన్యం అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సమావేశంలో అధికారులుస్వామి కుమార్, డీఎం రాజేందర్, రైస్ మిల్లర్లు, డీటీలు పాల్గొన్నారు.

# నిబంధనలను ఎత్తివేయాలి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం, నాయకులు

కొల్లాపూర్, ఆగస్టు 22 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చి రైతులను నిబంధనల పేరుతో మోసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆయన బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు పెట్టి రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. మంత్రులు ఇష్టానుసారంగా లెక్కలు చెబుతూ రుణమాఫీపై రైతులను, ప్రజలను గందరగోళపరుస్తున్నారని విమర్శించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి సొసైటీలో 400 మంది రైతుల్లో ఒక్కరికి రుణమాఫీ కాలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా సరే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేదాక బీఆర్ఎస్ ఆధ్వర్యం లో పోరాటం చేస్తామన్నారు. ఈ సందర్భం గా మంత్రి జూపల్లికి ఆయన హెచ్చరికలు జారీ చేశారు. సోమశిల సిద్దేశ్వర వంతెన నిర్మాణంతో కొల్లాపూర్ అభివృద్ధి ముడిపడిందని సోమశిల సిద్దేశ్వర వంతెనకు అడ్డంకులు సృష్టిస్తే రోడ్డుపైకి వచ్చి పోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మంజూరైన అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, ఉద్యానవన పాలిటెక్నిక్ కళాశాలలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.25 కోట్లు కేటాయిందని గుర్తుకు చేశారు. మల్లేశ్వరం, మొలచింతలపల్లి వద్ద గత ప్రభుత్వం లిఫ్టులను మంజూరు చేసిందని ఇంత వరకు వాటి పురోగతి గురించి స్థానిక మంత్రి ఆలోచించడం లేదన్నారు. వెంటనే మినీ లిఫ్టుల పనులు ప్రారంభించి రైతాంగానికి నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. దొంగ హామీలకు మోసపోయిన ప్రజలు కేసీఆర్ హయాంలో 24 గంటల కరెంటు, తాగు, సాగునీటి సమస్యలు లేకుండా ఉండేవని ప్రజలు గుర్తుకు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పుడు కరెంటు సమస్యతోపాటు సాగునీటి సమస్య కూడా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ నాయకులు రంగినేని అభిలాశ్‌రావు, దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డిలు మాట్లాడారు. అనంతరం ఆర్డీవో నాగరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

It is here by informed to General public , My Client **Smt. Kencha Manjula** W/o. **Ramulu,** aged: 38 years, Occu; Farmer, R/o. Jeedipally village, of Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist, Telangana State is the owner & Possessor of Lands in **Sy.No. 35/A-AA2, 36/AA/AA, 37/A2, 39/1A/E,** consisting total an extent of **Ac 5-09** Gts, vide Katha No. 583 Situated at Jeedipally village Shivar of Kalwakurthy Mandal, Nagarkurnool dist and on **23-07-2024** while She was attending her Bank Loan work at Kalwakurthy Town, She was lost the above Lands Original Sale Deed vide Document No. **6055/2009** and Registered Gift Settlement Deed vide **Document No. 3637/2011,** even after her through search and efforts these are not traced out as such if anybody have seen or found the above mentioned documents the same may informed or handover to the below address, the informer will get appropriate reward.

**J. Shankaraiah**
Advocate/Notary
Kalwakurthy Town & Mandal,
Nagarkurnool Dist, Telangana State
Cell Nos. **9394825107, 9110311077**

# ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా
- తెలంగాణతల్లి విగ్రహాలు, చిత్రపటాలకు క్షీరాభిషేకం
- ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజవర్గాల్లోని ఆయా మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, రైతులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే బేషరతుగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. మాయమాటలు, మోసపూరిత వాగ్ధానాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రజలు, రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు. రైతులను బ్యాంకులు, వ్యవసాయశాఖ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ముప్పతిప్పలు పెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం తీరు మార్చుకొని రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.**

నాగర్‌కర్నూల్ : తెలకపల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 22: రుణమాఫీ విషయంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, నమ్మించి నట్టేట ముంచుతుందని, రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామని చెబుతూ నేటికీ వేలాది మంది రైతులకు రుణాలుమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం తెలకపల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో, ధర్నా చేపట్టారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చేస్తున్న మోసాలపై పలువురు నాయకులు ఎండగట్టారు. లక్షలోపు సైతం కొందరు రుణాలుమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణాలు మాఫీ అయ్యేంత వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. రోడ్డుపై బైఠాయించడంతో చాలాసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో నాయకుడు హన్మంతురావు, రైతులు ఉన్నారు.

**తిమ్మాజిపేటలో..**

తిమ్మాజిపేట, ఆగస్టు 22 : అధికారం కోసం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వత రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్‌యాదవ్ విమర్శించారు. రైతు రుణమాఫీపై మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ పిలుపు మేరకు గురువారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న బైకని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి, 42శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. అందులోనూ చాలా మందికి డబ్బులు పడలేదన్నారు. ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుందన్నారు. దాదాపు గంటసేపు అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు, రైతులు ధర్నా చేపట్టారు. అనంతరం రైతులందరికీ రుణమాఫీ చేయాలని తాసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

**తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం**

తెలంగాణ తల్లిని ప్రభుత్వం అవమానించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, స్వామి, హుస్సేని, వెంకటస్వామి, తిరుపతయ్యగౌడ్, జైపాల్‌రెడ్డి, మోహన్, రమేశ్, గాలిరాజు, మల్లయ్య పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

చారకొండలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

**నల్లమలలో బీఆర్ఎస్ ధర్నా**

అమ్రాబాద్, ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి పలు ఆంక్షలతో రుణమాఫీ చేయకపోవడంతో నల్లమల ప్రాంతమైన అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్ఎస్ నేతలు, రైతులు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నేతలు, రైతులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15న రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పిందని, రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతులకు అండగా ఉండాలన్నారు. లేనియెడల రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తామని బీఆర్ఎస్ నేతలు, రైతులు ప్రభుత్వాన్ని హెచ్చంచారు. అదేవిధంగా పదర మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తాసీల్దార్ రామకోటి, పదర ఏపీజీవీబీ అధికారులకు వినతి పత్రాలను అందజేసి అర్హులైన రైతులందరికీ ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసేవిధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని బీఆర్ఎస్ రైతుల పక్షాన కోరింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు శ్రీరాంనాయక్, రాజారాం గౌడ్, షమీ, హాతీరాం, మల్లేశ్, సైదులు, గోపాల్, శ్రీను, రాంబాబు, రాజు, ముత్యాలు, బాల్‌నారాయణ, రైతులు ఉన్నారు.

**చారకొండలో..**

చారకొండ, ఆగస్టు 22: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎదిరే రవీందర్, బీఆర్ఎస్ యువనేత రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా చేసినామని ప్రభుత్వం మాయమాటలు చెప్పి రైతులను మోసం చేస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగయ్య, బాలయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, శ్రీను, గంగారాజు, రమేశ్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, హరీశ్, వినోద్, రైతుల పాల్గొన్నారు.

**ఊర్కొండలో..**

ఊర్కొండ, ఆగస్టు 22 : రైతు రుణమాఫీపై గురువారం మండల కేంద్రంలోని జడ్చర్ల-కల్వకుర్తి జాతీయ రహదారి పై బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ చిన్నకిష్టప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమం లో నాయకులు గిరినాయక్, కదిరె శేఖర్ యాదవ్, జంగయ్య, కృష్ణగౌడ్, అమరేశ్వర్ రెడ్డి, రమేశ్, రాజయ్య, తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతలలో..**

ఉప్పునుంతల, ఆగస్టు 22 : రైతు రుణమాఫీ పేరిట రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు అన్నారు. గురువారం ఉప్పునుంతలలోని పోశమ్మ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పలు అంక్షలు విధిస్తూ రైతులను దగా చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీను, వసురాంనాయక్, ఎండీ ఖాజా, కొట్టే శ్రీను, సుధాకర్‌రెడ్డి, శంకర్, పర్వతాలు, సుధాకర్, బాలస్వామి పాల్గొన్నారు.

**బల్మూర్‌లో..**

బల్మూర్, ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సింగిల్ విండో చైర్మన్ నర్సయ్యయాదవ్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, నాగయ్య, చందు, మొహమ్మద్ సూల్తాన్, రాములు, బాలరాజు, తిరుపతయ్య, రాములు పాల్గొన్నారు.

**అచ్చంపేటలో..**

అచ్చంపేట, ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకొవాలని అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, నాయకుడు అమీనొద్దీన్ డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొన్ని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక షరుతులు విధించి అన్ని వర్గాల వారిని మోసం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేశ్‌రావు, శివ, మనుపటేల్, నాయకులు ప్రవీణ్, కిషన్, శ్రీను పాల్గొన్నారు.

**వెల్దండలో..**

వెల్దండ, ఆగస్టు 22 : పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో గురువారం చేపట్టిన రైతు ధర్నాకు వెల్దండ మండలంలో వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి ధర్నా వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులను మోసగించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌రావు, ఆనంద్ ఉన్నారు.

**లింగాలలో..**

లింగాల, ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి షరుతులు లేకుండా రుణమాఫీ చేయాలని లింగాల సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కేటీ తిరుపతయ్య, రానోజీ, అశోక్‌రెడ్డి, హన్మంతునాయక్, గిరి, జనార్దన్, రమేశ్, శ్రీనివాసులు, వీరస్వామి, ప్రశాంత్, నాగరాజు, కుర్మయ్య, బాబు, ఇంద్రాగౌడ్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బల్మూర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పునుంతలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు రవీందర్‌రావు

ఊర్కొండ : తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

అచ్చంపేటరూరల్, ఆగస్టు 22 : మండలంలోని నడింపల్లి వైజంక్షన్ సమీపంలో ఓ కారు ఆటో, రెండు బైక్‌లను ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా పలువురికి తీవ్రగాయాలైన ఘటన గురువారం మండలంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు మండంలోని నడింపల్లి వై చౌరస్తా సమీపంలో ఓ కారు అతివేగంతో ఆటోను, రెండు బైక్‌లను ఢీకొట్టడంతో ఆటో డ్రైవింగ్ చేస్తున్న మండలంలోని బొల్గాట్‌పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వాయిళ్ల బాలరాజు(25) అక్కడికక్కడే మృతి చెందగా బైక్‌పై ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షత్రగాత్రులను అచ్చంపేట ఏరియా దవాఖానకు తరలించారు. ఈ విషయమై అచ్చంపేట ఎస్సై రాములును వివరణ కోరగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అదే రహదారిపై ప్రయాణిస్త